ఘనంగా గురజాడ జయంతి

ఏలూరు (టూటౌన్): ప్రముఖ అభ్యుదయ కవి, సంఘ సంస్కర్త గురజాడ అప్పారావు 161 జయంతిని ఏలూరు నగరంలో గురువారం ఘనంగా నిర్వహించారు. గురజాడ సమాజ అభివృద్ధికి చేసిన కృషిని వక్తలు గుర్తుచేశారు. పవరుపేటలోని సీపీఎం జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శి ఎ.రవి అధ్యక్షతన గురజాడ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ అడుగుజాడలలో నడుస్తోందని ఆరోపించారు. దళితులు, మహిళలు, మైనార్టీల పట్ల వివక్షత చూపుతూ మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని చూస్తోన్న బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లకు దేశభక్తి గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. మహిళా బిల్లు తెచ్చామంటూ గొప్పలు చెప్పుకుంటోన్న బీజేపీ మహిళలను రెండో తరగతి పౌరులుగా చూడటాన్ని తప్పుపట్టారు. గురజాడ సమాజ అభివృద్ధికి చేసిన రచనలను దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వెలుగులోనికి తీసుకొచ్చారని గుర్తుచేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు పి.కిషోర్, బి.సోమయ్య, ఎం.ఇస్సాక్, జి.రవీంద్ర, వేణుగోపాల్, త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

● కేపీడీటీ స్కూల్‌లో గురజాడ చిత్రపటానికి హెచ్ఎం ప్రేమ్‌చంద్ నూలు దండ వేసి జోహార్లర్పించారు. గురజాడ రాసిన దేశమును ప్రేమించుమన్న, వట్టిమాటలు కట్టిపెట్టోయ్ గట్టిమేల్ తలపెట్టవోయ్ గీతాన్ని ఏవీఆర్ విజ్ఞాన కేంద్రం కమిటీ సభ్యులు పి.ఆదిశేషు ఆలపించారు. ఉపాధ్యాయులు నాగమునీశ్వరరావు, పీవీఆర్‌కే ప్రసాద్, ఎస్.రామయ్య, ఎం.సూర్యనారాయణ, బి.కమలమ్మ, ఎం.సూర్యనారాయణ, ఐ.రమేష్, ఒ.భోగలింగేశ్వరరావు, కె.పద్మావతి, శశికళ, ఎస్ పుష్ప, విద్యార్థులు పాల్గొన్నారు.

● కోటదిబ్బలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ గుత్తా గిరిబాబు అధ్యక్షతన గురజాడ అప్పారావు జయంతి కార్యక్రమం నిర్వహించారు. తెలుగు సాహిత్యంలో గురజాడ తెచ్చిన నవ్యతను తెలుగు అధ్యాపకుడు ఎస్ పరమేశ్ వివరించారు. సీపీడీసీ సభ్యులు ఎల్ వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ గిరిబాబు మాట్లాడారు. అనంతరం అంతర్జాతీయ శాంతి దినోత్సవం సందర్భంగా ఏలూరు – హేలాపురి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులతో శాంతి ప్రతిజ్ఞ చేయించారు. వైస్ ప్రిన్సిపాల్ కె.విజయ్ కుమార్, అధ్యాపకులు వి.వెంకటరావు, ఎం.విజయకుమార్, ఎం.రాంబాబు, ఎం.కృష్ణ చైతన్య, టీవీ దుర్గాప్రసాద్, పీఆర్ కావ్యశ్రీ, సుశ్యలత, హేలాపురి లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కేబీ రావు తదితరులు పాల్గొన్నారు.



గురజాడ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



డిగ్రీ కాలేజ్‌లో గురజాడకు నివాళులర్పిస్తున్న అధ్యాపకులు



కేపీడీటీ పాఠశాలలో గురజాడకు నివాళులర్పిస్తున్న దృశ్యం



దేశమును ప్రేమించుమన్న గేయం ఆలపిస్తున్న విద్యార్థినులు

స్త్రీల అభ్యున్నతికి కృషి చేసిన గురజాడ

ఏలూరు (ఆర్ఆర్‌పేట): సమాజంలో స్త్రీకి సముచిత స్థానం కల్పించేందుకు గురజాడ అప్పారావు తన రచనలు చేశారని సీఆర్ఆర్ మహిళా కళాశాల కరస్పాండెంట్ చలసాని విశ్వనాథరావు అన్నారు. గురువారం కళాశాలలో గురజాడ 161వ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు దేశమును ప్రేమించుమన్న గేయాన్ని ఆలపించారు. ప్రిన్సిపాల్ పి.శైలజ, తెలుగు శాఖ సిబ్బంది, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

పారదర్శకంగా సేవలు అందించాలి



సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ పద్మశ్రీ

ఏలూరు(మెట్రో) : క్రమశిక్షణ, సమయపాలన పాటిస్తూ ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించాలని జిల్లా ప్రజా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ సచివాలయ సిబ్బందికి సూచించారు. పెదవేగి మండలం దుగ్గిరాల గ్రామ సచివాలయాన్ని చైర్‌పర్సన్ పద్మశ్రీ ప్రసాద్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయంలో నిర్వహించాల్సిన రిజిస్టర్లను పరిశీలించారు. లోపాలను సరిచేసుకొని రిజిస్టర్లను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. జగనన్న ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయ వ్యవస్థ, ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చాలన్నారు.

నూకాలమ్మ హుండీల ఆదాయం రూ.1.70 లక్షలు



నూకాలమ్మ ఆలయంలో హుండీల ఆదాయం లెక్కిస్తున్న దృశ్యం

ఏలూరు (ఆర్ఆర్‌పేట): స్థానిక కొత్తపేట నూకాలమ్మవారి ఆలయంలో హుండీల ఆదాయం 160 రోజులకు రూ.1,70,816 సమకూరింది. ఆలయ కార్యనిర్వహణాధికారి నాగం సన్యాసిరావు ఆధ్వర్యంలో గురువారం హుండీల ఆదాయాన్ని లెక్కించారు. కార్పొరేటర్ జనపరెడ్డి కన రాజేశ్వరి కృష్ణ, నక్క నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని తంగెళ్లమూడి గ్రూప్ దేవస్థానాల కార్యనిర్వహణాధికారి ఎం రామాంజనేయులు పర్యవేక్షించారు.


డీఈఎల్ఈడీ పరీక్షలకు 203 మంది హాజరు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): డీఈఎల్ఈడీ మొదటి సెమిస్టర్, 4వ సెమిస్టర్ పరీక్షలు రెండో గురువారం ప్రశాంతంగా జరిగాయి. ఉదయం మొదటి సెమిస్టర్ పరీక్షలకు 64 మంది విద్యార్థులకు 63 మంది హాజరు కాగా ఒకరు గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం 4వ సెమిస్టర్ పరీక్షలకు 143 మంది విద్యార్థులకు 140 మంది హాజరు కాగా ముగ్గురు గైర్హాజరయ్యారు. మాల్ ప్రాక్టీస్ కేసులేవీ నమోదు కాలేదని జిల్లా విద్యాశాఖాధికారి పి.శ్యామ్ సుందర్ తెలిపారు.

ఏక దంతాయ.. బహురూపాయ




ఆదివారపుపేటలో..



పాండురంగ థియేటర్ వద్ద..



బెనర్జీపేటలో..



చేపల మార్కెట్‌లో..



బిర్లాభవన్ సెంటరులో..

ఏలూరు నగరంలో గణపతి నవరాత్రి మహోత్సవాలు నాలుగో రోజు గురువారం వైభవంగా జరిగాయి. పందిళ్లలో కొలువైన స్వామి వార్లు విశేష పూజలు అందుకున్నారు. ఆదివారపుపేట, పాండురంగ థియేటర్, బెనర్జీపేట, చేపల మార్కెట్, బిర్లాభవన్ సెంటరు, మెయిన్ బజారు, జూట్‌మిల్లు సెంటరు తదితర ప్రాంతాల్లో ఉత్సవాలు కొనసాగుతున్నాయి.

– సాక్షి ఫొటో గ్రాఫర్ / ఏలూరు



మెయిన్ బజారులో..



జూట్‌మిల్లు సెంటరులో..

సీఎం జగన్‌కు మంచి పేరు తేవాలి



జెడ్పీ చైర్‌పర్సన్ పద్మశ్రీకి బొకే అందిస్తున్న రవికుమార్

ఏలూరు (టూటౌన్): సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మంచి పేరు తెచ్చేవిధంగా పనిచేయాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ అన్నారు. ఇటీవల జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యునిగా నియమితులైన కామవరపుకోట మండలం వీరిశెట్టిగూడెం గ్రామానికి చెందిన గుర్రాల రవికుమార్ గురువారం జెడ్పీ చైర్‌పర్సన్‌ను గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. తనకు పదవి వచ్చే విధంగా సహకరించిన పద్మశ్రీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వీరిశెట్టిగూడెం సర్పంచ్ దేవరపల్లి రామ్మోహన్ రావు, వార్డు సభ్యులు ఉప్పే సుశ్వేశ్వరరావు, ఎంపీయూపీ స్కూల్ చైర్మన్ సరిపల్లి రాజు, వనం గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్తికోళ్లలంకలో జంబోషెడ్డు మంజూరు

ఏలూరు రూరల్: ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి ఆదేశాల మేరకు ఏలూరు మండలం ప్రత్తికోళ్లలంకలో సుమారు రూ.10 లక్షలతో జంబోషెడ్డు మంజూరు చేశామని ఎంపీపీ పెన్మెత్స శ్రీనివాసరాజు తెలిపారు. స్థానిక యువకులు, భవానీ మాలధారులు వినాయక చవితి సందర్భంగా ప్రతిష్ఠించిన గణనాథుడును ఎంపీపీ దర్శించుకున్నారు. స్థానికులు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు జెంబోషెడ్డు మంజూరు చేశామని, ఇందుకోసం మండల పరిషత్ నిధులు వెచ్చించనున్నామని ఎంపీపీ చెప్పారు. త్వరలో పీఆర్ఏఈ పరివేక్షణలో పనులు చేపట్టనున్నట్టు తెలిపారు. వైస్ ఎంపీపీ బలే సత్యప్రసాద్, బంటా పెద్దలు, భవానీ మాలదారులు పాల్గొన్నారు.

నిత్యాన్నదాన ట్రస్టుకు విరాళం

ద్వారకాతిరుమల: శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్టుకు ఒక భక్తుడు గురువారం రూ.లక్ష విరాళంగా అందజేశారు. గుంటూరు జిల్లా దుగ్గిరాలకు చెందిన బొద్దులూరి సాంబశివరావు ముందుగా స్వామి, అమ్మవార్లను దర్శించారు. అనంతరం ఈ విరాళాన్ని ఆలయ కార్యాలయంలో జమచేశారు. ఈ సందర్భంగా దాతకు ఆలయ సూపరింటెండెంట్ గోపీనాథ్ విరాళం బాండ్ పత్రాన్ని అందించారు.

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర)	21.00	37
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా ఖమ్మం (ఇంద్ర)	21.00	38
ఏలూరు - బీహెచ్ఈఎల్ (అమరావతి)	22.00	41
ఏలూరు - తిరుపతి(ఇంద్ర)	19.00	33

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్ఈఎల్	21.45	4820	25
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా కే.కోట	19.30	4796	31
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	29
ఏలూరు - జీడిమెట్ల వయా ఖమ్మం	20.15	4802	29
ఏలూరు బీహెచ్ఈఎల్ వయా ఖమ్మం	21.00	4804	31
ఏలూరు -ఈసీఐఎల్	22.30	4814	27
ఏలూరు - విశాఖపట్నం	12.00	4840	34
ఏలూరు -తిరుపతి	16.00	4830	33

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర		
		అరటి కాయ (1)	07-10
టమాటాలు	20	చిక్కుడు కాయలు	100
వంకాయలు (గులాబీ)	40	చామదుంపలు	40
వంకాయలు (కాంతులు)	40	ములక్కాడలు	04-06
వంకాయలు (తెలుపు)	40	కంద	50
బెండకాయలు	24	బీట్‌రూట్	36
పచ్చిమిర్చి	44	కీరా దోస	40
కాకర కాయలు	24-28	ఫ్రెంచ్‌బీన్స్	90
బీరకాయలు	28	అల్లం	110-220
క్యాబేజీ	24	కొత్తిమీర (కట్ట)	25
క్యారెట్	36	పాలకూర	10
దొండకాయలు	24	చుక్కకూర	10
బంగాళదుంపలు	26	తోటకూర	10
ఉల్లిపాయలు	30	గోంగూర	06
గోరుచిక్కుడు	34	పుదీనా	05
దోసకాయలు	28-34	క్యాప్సికమ్	64
అనపకాయ (1)	15-20	చిలకడదుంప	48
పొట్లకాయ(1)	20-25	నిమ్మకాయలు (డజను)	--

లక్ష్యాలను సాధించాలి



సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ విజయరాజు

ఏలూరు (టూటౌన్): నవరత్నాలతో పేదలందరికీ ఇళ్లు సంబంధించి బీబీఎల్ నుంచి బీఎల్ వరకు ఈ నెలలో ఐదు వేల మంది లబ్ధిదారులతో ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని డీఆర్‌డీఏ పీడీ ఆర్ విజయరాజు సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. స్థానిక వట్లూరులోని టీటీడీసీలో గురువారం ఆయన డీఆర్‌డీఏ, వైఎస్సార్‌కేపీ సిబ్బంది అయిన పీఎం, డీపీఎం, ఏపీఎం, సీసీలు, తదితరులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఏ), వైఎస్సార్‌కేపీ ప్రాజెక్టు అంశాల్లో వెనుకబడి ఉన్న మండలాల వారి పనితీరును మెరుగుపరుచుకొని లక్ష్యాలను త్వరిత గతిన పూర్తిచేయాలని ఆదేశించారు. సమావేశంలో పాల్గొన్న సెర్ప్ ఉద్యోగులు తమకు ప్రభుత్వం 23 శాతం జీతాలు పెంపుదల చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

అగ్నిమాపక కేంద్రం మంజూరుపై హర్షం

ద్వారకాతిరుమల: మెట్టప్రాంతమైన గోపాలపురం నియోజకవర్గానికి అగ్నిమాపక కేంద్రాన్ని మంజూరు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఎమ్మెల్యే తలారి వెంకట్రావు కృతజ్ఞతలు తెలిపారు. శాసన సభ సమావేశాలు గురువారం ప్రారంభం కాగా తొలిరోజు సమావేశాల్లో ఎమ్మెల్యే తలారి మాట్లాడారు. గోపాలపురం నియోజకవర్గంలో ఎక్కువగా పొగాకు, మొక్కజొన్న, ఆయిల్‌పామ్, వరి పంటలు పండుతున్నాయన్నారు. అయితే తరచూ అగ్నిప్రమాదాలు సంభవించి పొగాకు బేరన్‌లు దగ్ధమౌతున్నాయని, రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని గత అసెంబ్లీ సమావేశాల్లో సీఎం దృష్టికి తీసుకెళ్లానన్నారు. దాంతో అగ్నిమాపక కేంద్రాన్ని మంజూరు చేసిన సీఎంకు ఎమ్మెల్యే తలారి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన ప్రసంగాన్ని కొనసాగిస్తూ గతంలో దివంగత సీఎం వైఎస్ రాజశేఖర రెడ్డి తాడిపూడి లిఫ్ట్ మెయిన్ కెనాల్ నుంచి 2, 3, 5 లిఫ్ట్‌లను నియోజకవర్గంలో ఏర్పాటు చేశారన్నారు. అయితే 2, 3 లిఫ్ట్‌లు బాగానే పనిచేస్తున్నాయని, దీని ద్వారా వేలాది ఎకరాలకు సాగునీరు అందుతోందన్నారు. దేవరపల్లి మండలం బందపురం వద్ద 5వ లిఫ్ట్‌కు 2008లో వైఎస్సార్ రూ. 54 కోట్లు నిధులను విడుదల చేశారన్నారు. ఆ సబ్‌లిఫ్ట్ ద్వారా దేవరపల్లి, గోపాలపురం, కొయ్యలగూడెం మండలాల్లోని సుమారు 12 వేల ఎకరాలకు సాగునీరు అందుతోందన్నారు. అప్పట్లో ఆ లిఫ్ట్ కోసం 200 ఎకరాల భూమిని రైతుల నుంచి కొనుగోలు చేసి, వారికి పూర్తి స్థాయిలో పరిహారాన్ని కూడా చెల్లించారన్నారు. సేకరించిన భూమిలో పంట కాలువలను కూడా తవ్వారన్నారు. ఈ లిఫ్ట్ ద్వారా 4 ఏళ్ల క్రితం నీటిని విడుదల చేసినప్పటికీ, నీరు సక్రమంగా పారడం లేదన్నారు. సబ్‌లిఫ్ట్, మెయిన్ కెనాల్‌తో పాటు, పంట కాలువలు కొన్ని పెండింగ్‌లో ఉన్నాయన్నారు. పూర్తి స్థాయిలో నిధులు విడుదల చేసి, సమస్యను పరిష్కరించాలన్నారు. నల్లజర్ల మండలం పోతవరం గ్రామంలో 2018లో సీతమ్మ ఆవ(బ్యారేజ్) అకాల వర్షాల కారణంగా కొట్టుకుపోయిందన్నారు. దీని నిర్మాణానికి అప్పట్లో రూ. కోటిన్నరతో అంచనాలు రూపొందించారన్నారు. కానీ అది ముందుకు కదల్లేదన్నారు. ఫలితంగా 2 వేల ఎకరాల్లో భూములు బీడువారాయన్నారు. ఆవ నిర్మాణానికి రూ. 2 కోట్లు విడుదల చేసి, సమస్యను పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా గోపాలపురం, కొవ్వూరు, నిడదవోలు నియోజకవర్గాల మీదుగా వెళ్లే కొవ్వాడ కాలువ ద్వారా గోపాలపురం, దేవరపల్లి మండలాలకు సాగునీరు అందుతోందన్నారు. అయితే అది కొంత మేర ఆక్రమణలకు గురికావడం, గుర్రపుడెక్క పెరగడం వల్ల వరదనీరు పంట పొలాల్లోకి వస్తోందన్నారు. కాలువలు పూడిక తీస్తే, వరద ముప్పు తప్పి, సమస్య తీరుతుందన్నారు. అలాగే దూబచర్ల-ద్వారకాతిరుమల కాలినడక రహదారిని, గోపాలపురం-దొండపూడి రహదారిని, దూబచర్ల-లక్కవరం వయా జి.కొత్తపల్లి రహదారిని నిర్మించాలని స్పీకర్‌కు విజ్ఞప్తి చేశారు.

జ్వరాల తీవ్రతపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తాం

ఐటీడీఏ పీఓ సూర్యతేజ

కుక్కునూరు: మండలంలోని పలు గ్రామాల్లో జ్వరాల తీవ్రతపై స్పెషల్ డ్రైవ్ చేపట్టనున్నట్టు ఐటీడీఏ పీఓ ఎం సూర్యతేజ చెప్పారు. మండలంలో జ్వరాల తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో ఆయన డీఎంఅండ్‌హెచ్‌ఓ, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో, తహసీల్దార్, ఎంపీడీఓలతో కుక్కునూరులో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జగనన్న సురక్షతో పాటుగా ప్రభుత్వం తరుపున అందిస్తున్న వైద్యసేవలను తెలియపరిచేలా వలంటీర్‌లను ప్రతి ఇంటికి పంపి చైతన్యపరచాలని అధికారులకు సూచించారు. అనంతరం కివ్వాక గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని పరిశీలించారు. గత ఏడాది గోదావరి వరదల కారణంగా ముంపునకు గురైన కుక్కునూరు పాత పీహెచ్‌సీ భవనంలో పూర్తయిన మరమ్మతు పనులను పరిశీలించి ప్రస్తుతం వైద్యశాలను నిర్వహిస్తున్న భవనం నుంచి పాత భవనానికి మార్చాలని ఆదేశించారు. అంతేకాక జిల్లా పరిషత్ హైస్కూల్ లో నాడు-నేడు పనులను, పోలింగ్ బూతులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఎంఅండ్‌హెచ్‌ఓ డా.సర్మిష్ఠ, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ డా.మేరికేథలిన్, తహసీల్దార్ డీఎల్ ప్రమద్వర, ఎంపీడీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పీఓకు వినతిపత్రం అందజేత

కుక్కునూరు: మండలంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కుక్కునూరు ఎంపీపీ గీతావాణి, వైస్ ఎంపీపీ తాండ్ర రాజేష్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కుచ్చర్లపాటి నరసింహరాజు గురువారం ఐటీడీఏ పీఓ ఎం సూర్యతేజను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండలంలో జ్వరాల తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో మండల వ్యాప్తంగా అన్ని పంచాయతీలలో మెడికల్ క్యాంప్‌లు ఏర్పాటు చేయాలని, మిగులు భూములకు సంబంధించి మార్పులు చేర్పులు చేసుకునేలా అవకాశం కల్పిస్తూ ఫ్రీజ్ చేసిన వెబ్ ల్యాండ్‌ను ఓపెన్ చేయాలని, ఆర్అండ్ఆర్ పరిహారం ఇవ్వలేదు కనుక పరిహారం అందించే వరకు పోలవరం పరిహారం చెల్లించిన భూములలో మోటార్లు ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించాలని కోరారు.



కుక్కునూరు పాత పీహెచ్‌సీ భవనాన్ని పరిశీలిస్తున్న ఐటీడీఏ పీఓ సూర్యతేజ